ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం। 7 ఆగస్టు। 2025 । పేజీలు 5


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆర్డీవో

3





# డ్రోన్‌తో పిచికారీ



సిరికొండ ఆగస్టు 6( ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో బుధవారం గ్యా మ శోభన్ పొలాలకు డ్రోన్ ద్వారా పంట పొలాలకు మందులను స్ప్రే చేస్తున్నారు. ఒక ఎకరానికి 10 లీటర్ల ను 5నుండి 6 నిమిషాలలో స్ప్రే చేస్తామని ఆంధ్రప్రదేశ్ కు చెందిన కృష్ణ తెలిపారు. ఒక్క ఎకరానికి 500 రూపాయలు చార్జి అవుతుంది. ఒక్కరోజు 15 నుండి 25 ఎకరాలకు స్ప్రే చేస్తామని అన్నారు. లేబర్ దొరకనప్పుడు డ్రోన్ ద్వారా సులభంగా పనులు చేసుకోవచ్చని అన్నారు.



# పోచారం ప్రాజెక్ట్ నీటి విడుదల

నాగిరెడ్డిపేట్,ఆగష్టు6(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట ఎల్లారెడ్డి మండలాల రైతులకు వర ప్రధాయిని అయినా పోచారం ప్రాజెక్టు నుంచి ఖరీఫ్ పంటల సాగు కోసం నీటిని ప్రధాన కాల్వ ద్వారా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం బుధవారం జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మల్లేష్,ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విడుదల చేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 21 అడుగులకు గాను 17 అడుగుల నీరు ఉండడంతో ఖరీఫ్ పంటల సాగును దృష్టిలో ఉంచుకొని ప్రధాన కాల్వ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని,15 రోజులు నీటిని అందించి 10 రోజులు నీటిని నిలిపివేస్తామని ఆయకట్టు రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు,ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్,నాయకులు రాంచంద్రారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,దివిటి కిష్టయ్య,కిరణ్ కుమార్,ఇమాం,సురేందర్ గౌడ్,శ్రీరాంగౌడ్,నారాయణ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.




## అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం

ప్రజా జ్యోతి బీర్కూరు ఆగస్టు 6 మేర యూవ భారత్ ఆధ్వర్యంలో బీర్కూర్ మండల కేంద్రంలోని బీసీ బాలుర గురుకులం, కేజీ బీవీ బాలికల గురుకులం లో అమ్మ పేరు మీద ఒక మొక్క నటుదాం అనే కార్యక్రమన్నీ నిర్వహించారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం అమ్మను ఎంత ప్రేమగా అయితే చూసుకుంటామో అంతే ప్రేమతో ఈ మొక్కలను కూడా చూసుకుంటే అవి తరువాత మనకు అమ్మలాగా మంచి ఆక్సిజన్ ను చల్లని వాతావరణాన్ని అధిక వర్షపాతాల్ని కురిపించేలా ప్రకృతిని ప్రశాంతంగా ఉంచుతాయి అన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ గురుకుల ప్రిన్సిపాల్ శివకుమార్ కేజీబీవీ ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 6 బీబిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీబీపేటలో నిర్వహించడం జరిగింది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వక్తగా, అధ్యాపకుడిగా, ఉద్యమకారుడిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ జయశంకర్ జీవిత ప్రస్థానం గురించి అధ్యాపకులు ఉపన్యసించారు. జయశంకర్ ఆశయాలు సాధించే క్రమంలో విద్యార్థుల కర్తవ్యాలు, సాధించవలసిన విజయాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీబీపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అఖిల్, శ్రీకాంత్, వెంకటస్వామి, సురేందర్ గౌడ్, సత్యనారాయణ, నరేష్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

గాంధారి ఆగష్టు 6(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా బుధవారం రోజు గాంధారి మండలంలోని గుర్జల్ గ్రామనికి చెందిన లబ్ధిదారులు మంత్రి బుజ్జమ్మ, ములుగు సవిత, ములుగు రాధా, మంగళరం భారతి, లకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇంటి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ భాస్కర్, గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు రాములు, శ్యామ్, రాజు,శ్రీను గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు



# అటవీ అధికారులతో ఘర్షణ

**పురుగుల మందు తాగిన రైతు**

**కేసు నమోదు చేసిన ఎస్. ఐ ఆంజనేయులు**



గాంధారి ఆగష్టు 6(ప్రజాజ్యోతి) గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో ఒక రైతుకి, ఫారెస్ట్ అధికారులకి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అటవీ శాఖకు చెందిన భూమిలో వరి నాట్లు వేసిన ఒక రైతును ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. ఈ ఘర్షణ తరువాత, ఆ రైతు సోదరుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడం ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది.సీతాయిపల్లి గ్రామంలోని గండి మైసమ్మ కుంట భూమిని ఫారెస్ట్ భూమిగా అధికారులు గుర్తించారు. అయితే, కోర్రె మల్లయ్య అనే రైతు ఆ భూమిలో నాలుగు ఎకరాల్లో వరి సాగు చేశాడు. దీనితో ఆగ్రహించిన ఫారెస్ట్ అధికారులు ఆ పొలంలో గడ్డి మందు కొట్టడానికి వెళ్లగా, మల్లయ్య మరియు మరికొందరు వారిని అడ్డుకున్నారు. దీంతో తమ విధులకు ఆటంకం కలిగించారని ఫారెస్ట్ అధికారులు మల్లయ్యతో పాటు మరికొందరిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయంపై మనస్తాపం చెందిన మల్లయ్య సోదరుడు కోర్రె చిన్న మల్లయ్య, ఫారెస్ట్ అధికారులు తెచ్చిన గడ్డి మందు డబ్బాతో పురుగుల మందు తాగి గాంధారి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాడు. ఇది గమనించిన పోలీసులు వెంటనే అతని దగ్గర నుంచి డబ్బా లాక్కొని, చికిత్స కోసం కామారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ప్రస్తుతం చిన్న మల్లయ్యకు చికిత్స జరుగుతోందని ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్ప వ్యక్తి జయశంకర్





ఎల్లారెడ్డి ఆగస్టు-6(ప్రజా జ్యోతి) తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి స్వరాష్ట్ర సాధనకు జయశంకర్ జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితకాలం సాధన చేశారని కొనియాడారు.

**ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలు**

ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో వివిధ రంగాల మేధావులను, ఉద్యోగ, వ్యాపారులను, విద్యార్థులను ఒక్క తాటిపైకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు.

**మైనార్టీ గురుకుల పాఠశాలలో**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిస్వార్ధంగా పనిచేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రఫీత్ అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలతో నివలర్పించారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు చంద్రకాంత్, శివకుమార్, అరుణ్ కుమార్, నాగనిక, గోదావరి, గంగారెడ్డి, సంతోష్, శశి కుమార్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి రాజలింగం పర్యటన



గాంధారి ఆగష్టు 6(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని రైతుల పంటలను కాపాడేందుకు వ్యవసాయ శాఖ అధికారులు నేరుగా క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టారు. వ్యవసాయ అధికారి రాజలింగం, స్థానిక ఏఈఓలతో కలిసి బుధవారం నాడు దుర్గం క్లస్టర్‌లోని గుజ్జుల్ తాండాతో పాటు, పోతంగల్ క్లస్టర్‌లోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఏపుగా పెరుగుతున్న మొక్కజొన్న, వరి పంటలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, ఈ సమయంలో పంటలను ఆశించే చీడపీడలు, తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. "పొలాలను నిరంతరం గమనిస్తూ ఉండాలి. ఏదైనా సమస్య కనిపిస్తే, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. అప్పుడే పంట నష్టాన్ని అరికట్టగలం" అని రైతులకు భరోసా ఇచ్చారు. అవసరమైన సలహాల కోసం ఏఈఓలను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎల్లారెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఏకగ్రీవం

ఎల్లారెడ్డి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎల్లారెడ్డి శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా విశ్రాంత సంఘం అధ్యక్షులు విట్టల్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నారాయణరెడ్డి అన్నారు. ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులుగా అసోసియేషన్ కాశీనాథ్, కార్యదర్శిగా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. విశ్రాంతి సంఘం మండలం అధ్యక్షులుగా కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా నరసింహారావు, సహాయ అధ్యక్షులుగా నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గోపాల్ రావు, పోశెట్టి, సంయుక్త కార్యదర్శిగా కిష్టయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శంకర్, పబ్లిక్ సిటీ కార్యదర్శిగా ఆనందంలను ఏకోగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విట్టర్ రావు మాట్లాడుతూ.. విశ్రాంతి ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, ఆరోగ్య కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యవర్గం 2025 నుంచి 2028 సంవత్సరాల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు జిల్లా కోశాధికారిగా మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు కాశీరాం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నారాయణరెడ్డి, మండల విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## జయశంకర్ సార్‌కి ఘన నివాళులు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 6 ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమముని తెలంగాణ స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి తెలంగాణ రావడంలో క్రియాశీలక పాత్ర పోశించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమస్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణములోని ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ వద్ద గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఈ కార్యక్రమంలో మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, చాకలి మహేష్, శివ సూరి, నర్సింలు, టేకుర్ల సాయిలు,లక్ష్మణ్, మన్నె అనిల్,చాకలి సాయిలు, ఆటో మౌలా,సమీర్,రజాక్,కొండని రాము,శంకర్, గోపాల్,మొగులయ్య, సంజయ్ యాదవ్,హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ జయంతి వేడుకలు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 6. తెలంగాణ స్ఫూర్తిని



ప్రపంచానికి చాటి చెప్పి తెలంగాణ రావడంలో క్రియాశీలక పాత్ర పోశించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## అనుమానాదాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

సదాశివనగర్ ఆగస్టు6 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై పుష్పరాజ్ ప్రకటనలో తెలిపారు. ఇటీవల తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మీరు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్తే విలువైన వస్తువులను మీతో తీసుకెళ్లాలని, లేకపోతే నమ్మకమైన వ్యక్తి దగ్గర అప్పగించాలని అన్నారు. మీ ఇంట్లో రాత్రి ఎవరు లేకపోతే దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి కుటుంబ సభ్యులు లేకపోతే చుట్టాల ఇళ్లలోనైనా ఉండమని కోరారు. అందరం అప్రమత్తంగా ఉండడంవల్ల ప్రమాదాలను నివారించవచ్చని, అందరు కలిసి గ్రామాన్ని సురక్షితంగా కాపాడుకుందామని తెలిపారు



## బిజెపితోనే గ్రామీణ వికాసం

భిక్కనూరు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచడం జరిగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ..పల్లెలు ప్రగతి పథంలో ప్రయాణించాలంటే అది కేవలం బిజెపితోనే సాధ్యమని ,రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించాలని ,పేదల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం ఒక్క బీజేపీ పార్టీతోనే సాధ్యపడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ఏక్నాథ్ ,బాలలింగం ,విలాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీకి నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేదే

**- ఏఎంసీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత వెంకట్ రాంరెడ్డి**



ఎల్లారెడ్డి, ఆగష్టు 6,(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ఏఎంసీ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 2.34 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మదన్ మోహన్ కే అని ఏఎంసీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత వెంకట్ రాంరెడ్డి కితాబిచ్చారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో, పాలకవర్గం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటానికి చైర్ పర్సన్ మారెడ్డి రజిత, వైస్ చైర్మన్ జొన్నల రాజుతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... ఎల్లారెడ్డి ఏఎంసీ పరిధిలోని ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డి పేట్ మండలాల రైతుల సౌకర్యార్థం ఎఎంసీకి 2.34 కోట్ల నిధులను మంజూరు చేయించి నందుకు రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పాలకవర్గంతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఇట్టి నిధులతో కొత్త మార్కెట్ కార్యాలయం నిర్మాణం కొరకు 86.80 లక్షలు, 10 షాపుల నిర్మాణం కొరకు 83.80 లక్షలు, మార్కెట్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు 18.80 లక్షలు. మరుగుదొడ్లు నిర్మాణం కొరకు 13.00 లక్షలు, 100 మెట్రిక్ టన్నుల ఎలక్ట్రానిక్ వెయింగ్ బ్రిడ్జ్ నిర్మాణం కొరకు 32.50 లక్షలతో మార్కెట్ కమిటీ ని అధినీకరించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత, వైస్ చైర్మన్ జొన్నల రాజు, మాజీ ఎ ఎం సి చైర్మన్ మారెడ్డి వెంకట్ రాంరెడ్డి, సెక్రటరీ శ్రీకాంత్, డైరెక్టర్లు నాగం శంకరయ్య, గంగారెడ్డి, పూల్ సింగ్, గోపాల్, నాగేశ్వర్, నాగేష్, అజీమ్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్, ముప్పిడి హరి నారాయణ, సిబ్బంది శశి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆర్డీవో

నాగిరెడ్డి పేట్,ఆగష్టు6(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు ఫోటోలు తీసీ బిల్లుల కోసం ఉన్నతాధికారులకు పంపాలని ఏల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహా రెడ్డి అధికారులను సూచించారు.బుధవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామంలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇటుక,సిమెంట్ స్టీల్,ఇసుక ధరలను అడిగి తెలుసుకున్నారు.ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.అలాగే గ్రామపంచాయితీ రికార్డులను పరిశీలించి వర్షకాల నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయితీ కార్యదర్శి సంతోష్ కుమార్ కు సూచించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కోసం తరలించే ఇసుక ప్రదేశమైన మంజీరా వాగును సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాస్ రావు,ఆర్ఐ మహమ్మద్ కాంగ్రెస్ పార్టీ గ్రామా నాయకులు సురేందర్ గౌడ్,మోహన్ రెడ్డి,అశోక్ గౌడ్,మహేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ జీవితం స్ఫూర్తిదాయకం

నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 6 నిజాంసాగర్ మండల కేంద్రంలో బంజేపల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి భీమ్రావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితం త్యాగం చేశారన్నారు. ఆయన జీవితం తెలంగాణకే స్ఫూర్తిదాయకం అన్నారు. తదానంతరం తల్లిపాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ.. బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివి బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలన్నారు. గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీమ్ రావు, అంగన్వాడి టీచర్ అనిత, ఏఎన్ఎం పరణ, ఆశ పార్వతి, గర్భిణీలు, పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.






## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్టు**

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 6. బాన్సువాడ పట్టణంలో ఓ పేకాట స్థావరంపై పోలీసుల దాడిచేసి ఐదుగురు పేకాట రాయలను అరెస్టు వారి నుండి 13300/- పదముడువేల మూడు వందల రూపాయల నగదు,5 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ హెచ్ ఓ అశోక్ తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం



ఎల్లారెడ్డి, ఆగస్టు 6( ప్రజా జ్యోతి) తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని పల్లె దవఖాన డాక్టర్ అజ్జి అన్నారు. బుధవారం మండలంలోని అన్నసాగా అంగన్వాడి కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాలు, పౌష్టికహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని అయన అన్నారు. బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని సూచించారు. కార్యక్రమంలో సిస్టర్ సప్న, వసంత అంగన్వాడి టీచర్ దుర్గా, లక్ష్మి,ఆశా వర్కర్ పద్మ,శోభ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 6. బుధవారం ఉదయం పాము కాటుకుబలి అయ్యాడు వరంతం రాజు తండ్రి పేరు హనుమాన్లు వయసు 25 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి కూలి పని నివాసం తిరుమలాపూర్ గ్రామం బాన్సువాడ మండలం అనారోగ్యంతో ఇంట్లో పడుకుని ఉండగా గుర్తు తెలియని విషపురుగు కుడికాలు బొటనవేలు వద్ద కరువగా వెంటనే నిద్ర లేచి చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా డ్యూటీ డాక్టర్ పరీక్షించిగా మధ్యాహ్నం చనిపోయినాడు అని నిర్ధారించినారు మృతుని తల్లి వర%శీ%తం భూమవ్వ దరఖాస్తుపై కేసు నమోదు పూర్తి వివరాలు దర్యాప్తు జరుగుతుంది.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సిరికొండ సబ్ ఇన్ స్పెక్టర్ జాడి రామకృష్ణ

సిరికొండ ఆగస్టు6 (ప్రజా జ్యోతి) ఆధునిక సంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగిస్తూ అనేక అంతర్జాల నేరాలకు పాల్పడుతున్న నేరస్థుల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన విద్యార్థులకు 'సైబర్ నేరాలు - నియంత్రణ' అనే అంశంపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, గుర్తు తెలియని లింకుపై క్లిక్ చేయవద్దు అని, అపరిచితులు పంపే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, పిల్లలు గేమ్స్ డౌన్లోడ్ చేసినప్పుడు / గేమ్స్ ఆడెప్పుడు వచ్చే యాడ్ లపై క్లిక్ చేయవద్దు అని, కేవలం అవసరం ఉన్న పనులకు మాత్రమే ఫోన్స్ ఉపయోగించాలని సూచించారు. బ్యాంక్ వారి పేరుతో సైబర్ నేరగాళ్లు చేయు మోసాల గురించి, అపరిచితులు ఎవరైనా వాట్సప్ లో గానీ, ఇన్స్టాగ్రామ్ , ఫేస్ బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపినప్పుడు రెస్పాండ్ కావద్దని, వ్యక్తిగత సమాచారం సోషల్ మీడియాలో పెట్టవద్దని, అపరిచితులకు ఫోటోలు గానీ, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన సమాచారం గానీ, ఆధార్ కార్డు/ పాన్ కార్డు వివరాలు మొదలగునవి ఇవ్వవద్దని,నకిలీ అమెజాన్, ఫ్లిప్ కార్డ్, మీ షో మొదలగు



ఆన్లైన్ షాపింగ్ అప్లికేషన్స్ ఆఫర్స్ విషయాలలో జాగ్రత్త వహించాలని,షాపింగ్ మాల్స్ లలో షాపింగ్ చేసినప్పుడు ప్రకటించే లక్కీ విన్నర్ పేరిట ఫోన్ నెంబర్ ఇచ్చినప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు ఓటిపి %ద% ఓఎల్ఎక్స్ మోసాలు,ఆన్లైన్ జాబ్ ఆఫర్స్, లక్కీ లాటరీ మోసాలు జరిగినపుడు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930 ఫోన్ చేసి పిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య మరియు సిబ్బంది ఎస్.ఐ రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కాట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్, పోలీస్ సిబ్బంది రాకేష్, నవీన్, అంజుశ్రీ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

బాల్కొండ అగస్టు 6 ప్రజాజ్యోతి (రూరల్) : బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో %హా×% శైలేందర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ,సీసీ టీవీ కెమెరాల అవగాహన పై మరియు యువత మత్తు పదార్థాల వినియోగం ఇతర విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ విట్టల్,కానిస్టేబుల్ శంకర్ ,గ్రామ నాయకులు మరియు యువత పాల్గొన్నారు.





## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తహసిల్దార్ కు వినతి

సిరికొండ ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి) పోడు సాగు భూములకు కొత్త పట్టాలు మంజూరు చేసి రైతు బంధు, రైతు భీమా లాంటి పథకాలు వర్తింపజేయాలంటూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సిరికొండ తహసిల్దార్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి మార్బ్ మాట్లాడుతూ... 2005లో కాంగ్రెస్ పాలనలో గడ్కోలు గ్రామంలో 100, 102 సర్వే నంబర్లలో నిరుపేదలకు భూములు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు వాటికి మళ్లీ కొత్త పట్టాలు జారీ చేయాలని, ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద రైతులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మల భూమేష్, కార్యదర్శి పి. ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గులాం హుస్సేన్, చిన్న గంగాధర్, జాకీర్, పి.వై.ఎల్ అధ్యక్షుడు మల్కి సంజీవ్, జంగిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు మేలు చేసే నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

నాగిరెడ్డిపేట్,ఆగష్టు6(ప్రజాజ్యోతి): రైతుల శ్రేయస్సు కోరుతూ,రైతులకు మేలు చేసే నాయకుడు,రైతు బాంధవుడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం పోచారం ప్రాజెక్ట్ నీటి విడుదల అనంతరం విలేకరుల సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ పంటల సాగుకోసం ఆయకట్టు రైతుల సమస్య దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయించారని,గత సంవత్సరంలో ఆగస్టు 15న నీటిని విడుదల చేశారని అయితే ప్రభుత్వం కొత్త జీవో ప్రకారం నీటిని ప్రస్తుత పరిస్థితుల్లో విడుదల చేయరాదని అన్నారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదముందని ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేకు విన్నవించడంతో వెంటనే సంబంధిత అధికారులు,మంత్రిని కలిసి నీటి విడుదలకు అనుమతి తీసుకోని రైతులకు న్యాయం చేకూర్చరని అన్నారు. కానీ కొందరు నాయకులు కేవలం తాము తహాశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం వల్లే నీటిని విడుదల చేసారని దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతోనే అధికారులు నీటిని విడుదల చేసారని స్పష్టం చేశారు.గత 15 యేండ్లు ఏల్లారెడ్డి నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోలేదని,నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ అని అన్నారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రైతు పక్షపాతి అని మండలంలోని మల్లూమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలో 9 ఎకరాల భూమిని ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ద్వారా గోదాం మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే మదన్ మోహన్ రాంచంద్రరెడ్డి కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,దివిటి కిష్టయ్య కిరణ్ కుమార్,ఇమాం,సురేందర్ గౌడ్, శ్రీరాంగౌడ్,ఏఎంసి డైరెక్టర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ కు ఘననివాళి



రామారెడ్డి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల్ లో గల గొల్లపల్లి గ్రామంలో స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహానీయులు తెలంగాణ సృష్టి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించరు.గొల్లపల్లి లోగల నూతన గ్రామ పంచాయతీ ఆవరణలో జయశంకర్ జయంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్, సీనియర్ నాయకులు పాల మల్లేష్, గ్రామ వి డి సి అధ్యక్షులు అటికెల పెద్ద మల్లేష్, వి స్వామి, ఆశ వర్కర్ లక్ష్మి, నరసయ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు6(ప్రజాజ్యోతి): తెలంగాణజాతిపిత,సిద్ధాంతకర్త,ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకుడు రాజశేఖర్ రెడ్డి జయశంకర్ ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన ఉద్యమ పోరాటం,ఇంకా ఆయన జీవిత చరిత్ర విశేషాల గురించి విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం జయశంకర్ చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరం

### తల్లిపాలు తాగితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

### పుట్టిన గంట తర్వాత బిడ్డకు ముర్రు పాలు ఇవ్వాలి .. అంగన్వాడి సూపర్వైజర్ సవిత



సిరికొండ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం కొండూరు అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల గర్భాశయం రొమ్ము క్యాన్సర్లు వచ్చే అవకాశం తగ్గుతుందని సూపర్వైజర్ సవిత అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, పిల్లల తల్లులకు, తల్లిపాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడంతో బిడ్డ ఆరోగ్యంగా ఉండే ఎదుగుదలకు జోహార్ పడతాయని, తల్లి ముర్రుపాలు శిశువుకు దివ్య ఔషధంగా పనిచేస్తాయని చెప్పారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా అందించాలని తెలిపారు. అన్న ప్రసన్న, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సవిత, అరుణకుమారి, నాగలక్ష్మి, ఏఎన్ఎం అనురాధ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భవతులు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



## మహిళా సంఘ సభ్యురాలికి ఘన సన్మానం

సిరికొండ ఆగస్టు 6( ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో కృషి గ్రామ సంఘానికి చెందిన సిరిమల్లెపువ్వు మహిళా సంఘంలో సభ్యురాలిగా సేవలందించిన మూలుగు బాలరాజవ్వ రిటైర్మెంట్ పొందిన సందర్భంగాఆమెను బుదవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం తరఫున ఆమెకు □75,200 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ సత్యానంద్, సంఘ అధ్యక్షురాలు మంజుల, కృషి గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు సునీత, ఇతర మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. బాలరాజవ్వ సేవలను ప్రతి ఒక్కరు ప్రశంసిస్తూ, ఆమె సేవలు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక



ఎడపల్లి ఆగస్ట్ 06(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఆర్జిఎఫ్ చైర్మన్ ఏ నారాయణ తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక వల్ల వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఎడపల్లి బోధన్ రూరల్ అలాగే రెంజల్ మండలాల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా చెప్పి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని అందరు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## అకస్మాత్తుగా ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన హౌసింగ్ డిపార్ట్మెంట్ గౌతమ్

ఇంగల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో సెక్రెటరీ టు తెలంగాణ గవర్నమెంట్ హౌసింగ్ డిపార్ట్మెంట్ సంబంధించిన విపి గౌతమ్ నిజామాబాద్, జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత తో కలిసి ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా లబ్ధిదారులు త్వరగా ఇల్లు కట్టుకోవడం పూర్తి చేసుకునే విధంగా చొరవ చూపి ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేయించాలని చెప్పారు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ ఎంపీ ఓ గ్రామపంచాయతీ కార్యదర్శి భరత్ హౌసింగ్ ఏఈ అన్నపూర్ణ ఇతర అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు





## బంజారా సేవా సంఘం మండల యూత్ అధ్యక్షునిగా జరుపుల సతీష్

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలోని బంజారా సేవా సంఘం అధ్యక్షులుగా జరుకుల సతీష్ కుమార్ ను మండల 16 తండాల నాయకులు కలిసి సతీష్ కు ఎన్నుకోవడం జరిగింది అనంతరం మండల సదర్ పెద్దమనిషి రాజు నాయక్ మాట్లాడుతూ మేమంతా ఒకటే మేము కలిసి మెలిసి ఉండి ప్రయత్నాలు చేస్తే ఊరుకోమని రాజు నాయక్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల మోపాల్ మండలంలో అక్కడ మనం తొలగింపు గిరిజన రైతు పంటలపై గడ్డి మందు చల్లి పంటను నాశనం చేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేసి వారిని ఎస్సీ ఎస్టీ కింద అట్రాసిటీ కేస్ బుక్ చేయాలని రాజు నాయక్ అన్నారు నాశనం చేసిన పంట నష్టపరిహారం చెల్లించాలని ఇందల్వాయి మండల సదర్ రాజు నాయక్ అన్నారు అట్లాగే మోపాల్ మండల్ బైరాపూర్ గ్రామ పరిధిలోని మోతి నాయక్ తండాలో అడవి శాఖ అధికారులు గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూముల పట్టాలపై ట్రాక్టర్ తో దున్ని మొక్కజొన్న చేనులను దున్నేస్తున్న పట్టా భూములను ఆన్లైన్లో ఉన్నది కానీ అధికారులు ఇవి ఫారెస్ట్ భూమిలో మొక్కజొన్న పంటను వేశారని చెప్పకుండా అడవి అధికారులు గుంపులు గుంపులుగా పోలీసులతో వచ్చి రైతులకు చెప్పకుండా హడావుడిగా గిరిజన రైతుల పంటలపై గడ్డి మందు పిచికారి చేసి రైతుల పైన దాడులు చేసి చేశారని ఆయన వ్యాపారు గాయపడిన వారిని ప్రభుత్వ దావకానకు తీసుకువెళ్లడం జరిగిందని రాజు నాయక్ అన్నారు గిరిజనులు కష్టపడి పంటను పండించుకుంటూ ఉంటే ఇలాంటి దుండగులు వచ్చి మాపై దాడులు చేయడం అరాచకాలు సరేలే కావని ఆయన ఖండించారు అలాంటిగా గిరిజనులపై ఎక్కడ ఏం జరిగినా ఎంబడే స్పందించి ఇందల్వాయి మండల నాయకులు ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ముఖ్యంగా యువతకు ఆయన పిలుపునిచ్చారు అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ ఎస్టీ అంటే చిన్న చూపు చూడకుండా ప్రతి ఒక్కరిని అన్నదమ్ములుగా భావించాలని పార్టీలకు అతీతంగా దూరంగా ఉంచి ఏ పార్టీ వారైనా సరే సేవాలాల్ మారాజుని జగదాంబ దేవిని పూజించాలని దీంట్లో మతాభిప్రాయాలు తీసుకురావద్దని రమేష్, నాయక్ అన్నారు అనంతరం తుకారం నాయక్, మాట్లాడుతూ ఎస్టి ఒకటే కులం కాబట్టి అందరం కలిసి ఉంటేనే కలదు సుఖం అన్నట్టుగా ప్రతి ఒక్కరము కలిసిమెలిసి ఉండాలని తుకారం అన్నారు, మండలంలోని తేజ్ కమిటీని ఆయన అభినందించారు ఈ కమిటీ ద్వారా బంజరులంతా ఏకంగా ఉండాలని ఆయన అన్నారు, అనంతరం మండల యూత్,అధ్యక్షులుగా ఎన్నికైన జరుపుల సతీష్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్నాతమ్ముళ్ల కలిసి పోతానని ఎలాంటి ఆపదలు వచ్చినా నేనున్నానంటూ సతీష్ అన్నారు ప్రధాన కార్యదర్శి జగదీష్ మాపై ఉంచిన ఈ భారాన్ని ముందుకు తీసుకెళ్తామని జగదీష్ అన్నారు ఎవరికి ఏ హాని జరగకుండా అన్న తమ్ముల్లా కలిసి పోతామని 16 తండాల నుంచి ఎన్నుకున్న యూత్ కమిటీ సభ్యులు కలిసి ప్రతి ఒక్కరికి ఆపద వచ్చినా మేమున్నామంటూ ముందుకు వెళ్తామని కమిటీ సభ్యులు వివరించడమైనది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుకారం నాయక్, సదర్ పెద మనిషి రాజు నాయక్ , రమేష్ నాయక్, కిషన్ నాయక్,అనిల్ నాయక్, శీను నాయక్, రాములు నాయక్, దేవి నాయక్, తీజ్ అధ్యక్షులు నారాయణ నాయక్, 16 తండాల పెద్ద మనుషులు యూత్ పిల్లలు పాల్గొన్నారు



## ‘ఇంటింటికి బిజెపి’

మాక్లూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి )

మండలంలోని ముల్లంగి గ్రామంలో భాజపా నాయకులు గ్రామ ప్రజలను కలుపుకొని ‘ఇంటి ఇంటికీ బీజేపీ’ కార్యక్రమం నిర్వహించారు. మండల మాజీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ఇంటి ఇంటికి బిజెపి కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్,బూత్ అధ్యక్షులు సాయిలు, విజయ్, రమేష్, రాకేష్,నరేష్,మధు అరవింద్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.